విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TEL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 23 జూన్ 2025 పేజీలు : 4 వెల : 2.00

## తెలంగాణలో గ్రామ పంచాయతీల అభివృద్ధిపై మంత్రి సీతక్కకు లేఖ...



తెలంగాణలో గ్రామ పంచాయతీల అభివృద్ధి నిలిచిపోయిందన్న మాజీ మంత్రి హరీష్ రావు. ఈ సందర్భంగా వారు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కు లేఖ రాశారు. గ్రామాల సమగ్ర అభివృద్ధిలో భాగంగా 2019లో బీఆర్ఎస్ ప్రభుత్వం 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించిందని గుర్తుకు చేశారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం వారు ఎంతో శ్రమించారని తెలిపారు. గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధులు మంజూరు చేయడం, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ అధికారుల కృషి వల్ల తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు.అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పరిస్థితులు ఇందుకు భిన్నంగా మారాయన్నారు. వీధి దీపాల నిర్వహణ లేక పల్లెలు అంధకారంలో ఉంటున్నాయని ఆరోపించారు. చివరకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేక, ఆర్టీఏ టాక్స్ కట్టలేక అధికారులకు తాళాలు అప్పగిస్తున్న దుస్థితి వచ్చిందన్నారు. చేసిన పనులకు గాను మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని రిక్వెస్ట్ చేశారు. "అభయహస్తం" మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు. వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో స్పెషల్ డ్రైవులు నిర్వహించి, పారిశుధ్యం పెంపొందించాలని కోరారు. గత మూడు నెలలుగా పారిశుధ్య కార్మికులకు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే వారికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గతేడాది నవంబర్ లో నిర్వహించిన ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇప్పటి వరకు వేతనాలు చెల్లించకపోవడం శోచనీయమని వారికి వెంటనేవేతనాలు విడుదల చేయాలని లేఖలో పేర్కొన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో భూసమస్యలపై 8 లక్షలకు పైగా దరఖాస్తులు...




రాష్ట్ర వ్యాప్తంగా మూడు దశల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో భూసమస్యలపై 8 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.వాటిని వీలైనంత తొందరగా పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఆగస్టు 15 డెడ్‌లైన్ అని చెప్పారు. రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో అధికారులతో పొంగులేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేండ్లలో రైతులు ఎన్ని కష్టాలు పడ్డారో చెప్పేందుకు రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులే నిదర్శనమన్నారు. "ఏప్రిల్ 14న భూభారతి ప్రారంభమైంది.ఈ చట్టాన్ని దశల వారీగా అమల్లోకి తెచ్చాం. మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి 30 వరకు 4 మండలాల్లో నిర్వహించిన 72 రెవెన్యూ సదస్సుల్లో 12 వేల దరఖాస్తులు వచ్చాయి. రెండో దశలో మే 5 నుంచి 28 మండలాల్లో నిర్వహించిన 414 సదస్సుల్లో 46 వేల దరఖాస్తులు వచ్చాయి. వీటిల్లో సాదాబైనామా దరఖాస్తులు మినహా సుమారు 60 శాతానికి పైగా సమస్యలకు పరిష్కారం చూపాం. ఈ నెల 3 నుంచి 20 వరకు 561 మండలాల్లో 10,239 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించగా 8 లక్షల దరఖాస్తులు వచ్చాయి.మొత్తంగా మూడు విడతల్లో 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేలు, భద్రాద్రి కొత్తగూడెం 61 వేలు, వరంగల్ 54 వేలు, జయశంకర్ భూపాలపల్లి 48 వేలు, నల్గొండలో 42 వేల దరఖాస్తులు వచ్చాయి' అని వివరించారు. ఇప్పటి వరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని చెప్పారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## భవితకు డ్రగ్స్ మహమ్మారి పెను ముప్పు:డీజీపీ జితేందర్





తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ కట్టడికి యువత ముందుకు రావాలని డీజీపీ జితేందర్ పిలుపునిచ్చారు.దాని వల్ల కలిగే చెడు ప్రభావాలపై ప్రతిఒక్కరు కనీసం పది మందికి అవగాహన కలిగించాలని, వారు మరో పది మందికి చెప్పేవిధంగా ప్రోత్సహించాలని సూచించారు. యువత భవితకు డ్రగ్స్ మహమ్మారి పెను ముప్పుగా మారిందని, దీనికి దూరంగా ఉండేలా పాఠశాల స్థాయి నుంచే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని డీజీపీ పేర్కొన్నారు. ఈనెల 26న అంతర్జాతీయ డ్రగ్స్ డేను పురస్కరించుకుని టీజీ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పలు ప్రభుత్వ విభాగాలతో కలిసి శనివారం యాంటీ -డ్రగ్స్ అవగాహన వారోత్సవాలు ప్రారంభించింది. బంజారా హిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డీజీపీ జితేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. డ్రగ్స్ కట్టడికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా టీజీఏఎన్‌బీతోపాటు మిషన్ పరివర్తన్, ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్, ఆశా ఆసుపత్రి, టీజీ సీఎస్‌బీ, మహిళా భద్రత విభాగం, టాస్క్, సిటీ సెక్యురిటీ కౌన్సిల్, సిటీ సెక్యూరిటీ వింగ్ తరపున ఏర్పాటు చేసిన స్టాళ్లను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు.యాంటీ డ్రగ్స్ సోల్జర్స్‌గా పనిచేస్తామని ఈ సందర్భంగా స్టూడెంట్లు ప్రతిజ్ఞ చేశారు. మొత్తం 15 పాఠశాలలకు చెందిన రెండువేల మంది విద్యార్థులు స్టాల్స్ ను సందర్శించారని టీజీఏఎన్‌బీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీ ఏఎన్‌బీ డైరెక్టర్ సందీప్ శాండిల్య, టీజీ సీఎస్‌బీ డైరెక్టర్ శిఖా గోయల్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి, హైదరాబాద్ కమిషనరేట్ శాంతిభద్రతల అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్, టీజీఐసీసీసీ డైరెక్టర్ వీబీ కమలాసన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధంలో ఇప్పుడు అధికారికంగా అమెరికా చేరింది...



ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధంలో ఇప్పుడు అధికారికంగా అమెరికా కూడా వచ్చి చేరింది. ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలపై తమ ఫైటర్ జెట్లతో భీకర దాడి చేసింది.ఇరాన్‌పై దాడి చేసి ఫైటర్ జెట్లు సురక్షితంగా తిరిగి వచ్చినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌లోని ఫోర్డో, నటాంజ్, ఎస్ఫహాన్ మూడు అణు కేంద్రాలపై తాము విజయవంతమైన దాడిని పూర్తి చేసాం అని ట్రంప్ శనివారం రాత్రి సోషల్ మీడియాలో వెల్లడించారు. "అన్ని విమానాలు సురక్షితంగా ఇంటికి చేరుకుంటున్నాయి. మన గొప్ప అమెరికన్ వారియర్లకు అభినందనలు. ప్రపంచంలో మరే సైన్యం ఇలా చేయలేదు. ఇప్పుడు శాంతికి సమయం!" అని ట్రంప్ పేర్కొన్నారు. శనివారం రాత్రి 10 గంటలకు దేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తానని ట్రంప్ అన్నారు. అయితే ఇటీవలె ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య వివాదం దౌత్యపరంగా పరిష్కారం అవ్వడానికి అమెరికా రెండు వారాలు టైమ్ ఇస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్.. అంతలోనే ఆ మాట చెప్పిన 48 గంటలలోపే ఇరాన్‌పై భీకర దాడికి దిగారు. "సమీప భవిష్యత్తులో ఇరాన్‌తో చర్చలు జరిగే అవకాశం ఉండటంతో, రాబోయే రెండు వారాల్లోపు వెళ్లాలా వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకుంటాను" అని ట్రంప్ గురువారం వైట్ హౌస్ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కానీ, ఇప్పుడు డైరెక్ట్‌గా ఇరాన్‌పై దాడికి దిగారు. అమెరికా తమపై దాడి చేస్తే.. తాము కచ్చితంగా తిరిగి ప్రతి దాడి చేస్తామని, అమెరికా ఊహించలేని నష్టాన్ని చూపిస్తామని ఇప్పటికే ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ ఇటీవల అన్నారు.ఇజ్రాయెల్, ఇరాన్ వివాదంలో ఇప్పుడు అమెరికా ఎంటర్ అవ్వడంతో.. కచ్చితంగా ఇతర పెద్ద దేశాలైన రష్యా, చైనా కూడా ఈ యుద్ధంలోకి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎంటర్ అయ్యే అవకాశం ఉంది.

## జగిత్యాల జిల్లా ఆయుష్మాన్ ఆరోగ్య సేవలో ముందు...





జగిత్యాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు అందించే ఓపీ, వెల్ నెస్ సేవల్లో రాష్ట్రంలో జగిత్యాల జిల్లా వరుసగా ఏప్రిల్, మే నెలలో అగ్రగామి గా నిలిచిందని డీఎంహెచ్ ప్రమోద్ కుమార్ తెలిపారు.జిల్లా డీఎంహెచ్‌వో ఆఫీసులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది సహకారంతోనే సాధ్యమైందని అన్నారు.సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. సేవలను కొనసాగించి జిల్లా ప్రజలందరికి మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఉప ఆరోగ్య అధికారి శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు డా. సమరుద్దిన్,డా.శ్రీనివాస్, డా.అర్చన, డా.జైపాల్ రెడ్డి,తులసి,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పుసాకలో సేవాలాల్ సేన చలో హైదరాబాద్ కరపత్రాల కార్యక్రమం



**(బూర్గంపాడు /మనవార్త, 22, జూన్, 25)** చలో హైదరాబాద్ జూన్ 26 సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయలని ఉప్పుసాక గ్రామస్తులకు పిలుపునిచ్చిన సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా ప్రచార కార్యదర్శి ధరావత్ రాంబాబు నాయక్ మరియు బూర్గంపాడు మండల కార్యదర్శి భూక్య నరేష్ నాయక్.సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్,రాష్ట్ర కో కన్వీనర్ బానోత్ హుస్సేన్ నాయక్ ఆధ్వర్యంలో తలపెట్టిన జూన్ 26 చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మండలలో పలు తండాలలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. బంజారా సమాజానికి జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించేందుకు మనమందరం ఏకతాటికి రావాలని బంజర సమాజాన్ని,మరొక యుద్ధానికి సిద్ధం కావాలని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ధరావత్ సక్రు నాయక్ ,పెద్ద హచ్చు నాయక్, బాలు నాయక్, భూక్య ప్రేమ్ కుమార్ నాయక్, ఫుల్ సింగ్ నాయక్, శంకర్ నాయక్, కృష్ణా నాయక్, నాగేశ్వరావు నాయక్, సుజాత భాయ్, సేవరి భాయ్ , పిట్టి బాయ్, సేవాలాల్ సేన మహిళ నాయకులు విద్యార్థి సంఘ నాయకులు యువసేన నాయకులు తదితరులు క పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన చింతలపల్లి గ్రామస్తులు




**–లి నిరుపేద కుటుంబానికి అండగా గ్రామస్తులు...**

**ఎల్కతుర్తి జూన్ 22 ( మన వార్త ప్రతినిధి )** ఈరోజు ఎల్కతుర్తి మండలం లోని చింతలపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పెండ్యాల ఐలయ్య నిన్న రాత్రి మరణించడం జరిగింది. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ గ్రామస్తులు తమకు తోచిన విధంగా సాయం చేసి తమ కుటుంబానికి చింతలపల్లి గ్రామస్తులు అండగా నిలిచారు.

## భీమా ఫేజ్ -2 పంప్ హౌస్ నీటి విడుదల...



**– దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి...**

**– వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి...**

**దేవరకద్ర ప్రతినిధి,జూన్22(మన వార్త జి.రవికుమార్)** వనపర్తి జిల్లా కొత్తకోట, మదనాపురం మండలాల శివార్లలోని భీమా ఫేజ్ -2 పంప్ హౌస్ నుంచి అధికారులతో కలసి దిగువకు నీటిని విడుదల చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి,వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి.అనంతరం ఎమ్మెల్యేలు మాట్లాడుతూ భీమా ఫేజ్ -2 పంప్ హౌస్ నుంచి దిగువకు నీటిని విడుదల చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.సకాలంలో వర్షాలు కురవడం వల్ల జూన్ నెలలోనే దిగువకు నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టుల వల్లనే నేడు ఉమ్మడి పాలమూరు జిల్లాలో రైతాంగానికి సాగునీరు,తాగునీరు అందుతుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్దులకు వాకింగ్ స్టిక్స్ స్టాండ్స్ పంపిణీ



**దేవరకద్ర ప్రతినిధి,జూన్22(మన వార్త జి. రవికుమార్)** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం రామనంతపురం గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుడు టీజీ. మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వృద్దులకు నడవడానికి చేతకాని వారికి దాదాపు 60 మందికి తన వంతు చేయూతగా వాకింగ్ స్టిక్స్ మరియు స్టాండ్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా గ్రామ నాయకులు,యువకులు, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యం దిశలో మోదీ సర్కార్



**–11 ఏండ్ల మోదీ పాలనే నిదర్శనం...**

**–రచ్చ బండలో బిజెపి నేతలు...**

**జగిత్యాల జిల్లా: జూన్ 22 మన వార్త ప్రతినిధి (తోవీటి వెంకటస్వామి)** ప్రపంచ దేశాల సరసన భారత్ వెలిగిపోవడం వెనుక 11 ఏండ్ల మోదీ సర్కార్ చేపట్టిన వికసిత్ భారత్ లక్ష్యం దిశలో భాగమేనని బిజెపి రాష్ట్ర నాయకులు మంచే రాజేష్ అన్నారు. ఆదివారం బుగ్గారం మండలంలోని వెల్గొండ గ్రామ శక్తి కేంద్రంగా ఆ మండల బిజెపి అధ్యక్షులు మేడవేణి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ రచ్చ బండ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా రాష్ట్ర నాయకులు మంచే రాజేష్ మాట్లాడుతూవికసిత భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోదీ సర్కార్ పాలన దేశ ప్రజలందరికీ అమృత కాలం లాంటిదని మంచే రాజేష్ పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోదీ ప్రభుత్వం 11 ఏళ్లలో భారతదేశ దశ, దిశకు మార్చిందని, భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని, సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రధాని మోదీ ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని అన్నాడు. 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వంలో చేసిన వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుంచి సంరక్షణ, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వ లక్ష్యాలు దేశానికి, ప్రపంచానికి చూపించారన్నారు. అనంతరం బుగ్గారం మండల బిజెపి అధ్యక్షులు మేడ వేణి శ్రీధర్ మాట్లాడుతూ మరుగుదొడ్ల విషయంలో, ఎన్.ఆర్.ఈజి ఎస్ నిర్మాణం చేపడుతున్న సి. సి.రోడ్ల నిర్మాణంలో విద్యుత్ ఎల్ ఈ.డి.ఐ మాక్స్ లైట్ లలో, కిట్ల కానీ జన్ దన్ ఖాతాలలో, ఆరోగ్యశ్రీలో, అన్నదాతల సబ్సిడీ విషయంలో నరేంద్రమోదీ కేంద్ర ప్రభుత్వ సహకారం ఉంటేనే మన రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని మెడవేణి శ్రీధర్ గుర్తుచేశారు. ఈ రచ్చబండ కార్యక్రమంలో బుగ్గారం మండల కార్యదర్శి పల్లికొండ అనిల్, బుగ్గారం మండల్ ఉపాధ్యక్షుడు పెరిక తిరుపతి, బూతూ అధ్యక్షుడు దావన పెల్లి పోచరాజు, రెంటం శ్రీనివాస్, నాన్నవేణి అంజన్న, శనిగరపు గంగన్న, గోవిందుల మల్లేష్, బొంగురాల బుచ్చన్న, అక్కల శ్రీనివాస్ పోగుల నరేష్, దశర్తి నరేష్, అన్నారపు వెంకటేష్, అక్కల రాజన్న, అప్పాల నరేష్, పుట్ట కొక్కుల రమేష్, అక్కల రాజకుమార్, పదాది కారులు, బీజెపి కార్యకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కేబినెట్ భేటీలో బీసీ డిక్లరేషన్ ప్రకారం నిర్ణయాలు గైకొనాలని కేబినెట్ కు పొలాస విజ్ఞప్తి...



**–పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా...**

**వేములవాడ , జూన్ 22 (మన వార్త ప్రతినిధి నందు రావు)**రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ద్వార కళాశాల యాజమాన్యాలకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని,రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ బృతికై,ఉపాధికై ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రాజీవ్ యువ వికాసం" పథకం వెంటనే అమలు చేసి తీరాలని,మహాత్మా జ్యోతిబా పూలే విదేశీ విద్యా నిధి పథకం కోటాను పెంచి ,జాబ్ క్యాలెండర్ ఊహల్లోనే కాకుండా, ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారం 42 శాతం రిజర్వేషన్లతో బీసీలకు ఉద్యోగాలు కల్పించి,42 శాతం రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలను నిర్వహించి, బీసీలకు న్యాయం చేకూర్చుటకుగాను,ఈ నెల 23 న జరుగనున్న కేబినెట్లో పలు నిర్ణయాలు గైకొణాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ముఖ్యమంత్రి ని మరియు ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి ని కోరారు.విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ద్వార చెల్లించాల్సిన బకాయిలు సుమారు 8,000 కోట్ల రూపాయలు కళాశాల యాజమాన్యాలకు తక్షణమే చెల్లించాలని,బకాయిల చెల్లింపుల జాప్యంతో కళాశాల యాజమాన్యాలు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని,కళాశాల యాజమాన్యాలు సిబ్బందికి సరిగ్గా వేతనాలు ఇవ్వలేకపోతున్నారని,విద్యార్థుల పైచదువులకు సర్టిఫికెట్స్ ఇవ్వడంలో ఇబ్బందులు పెడుతున్నారని,విద్యార్థుల పై చదువుల గురించి తల్లి తండ్రులు ఆందోళన చెందుతున్నందున తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ పథకం బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని నరేందర్ కోరారు.

## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న రాజస్థాన్ గవర్నర్ ఎడిసి నునావత్ ప్రవీణ్ నాయక్ ఐపీఎస్



**వేములవాడ , జూన్ 22 (మన వార్త ప్రతినిధి నందు రావు)** రాజస్థాన్ రాష్ట్ర గవర్నర్ ఎడిసి నునావత్ ప్రవీణ్ నాయక్ ఐపీఎస్ కుటుంబ సమేతంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు చేసి శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు వీరి వరంగల్లు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అడిషనల్ ఎస్పీ బాలకోటి ఉన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..




**– తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నేతలు...**

**జమ్మికుంట, జూన్ 22( మన వార్త ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఉద్యమకారులకు పేర్కొన్న హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కోరారు. ఆదివారం స్థానిక జమ్మికుంట పట్టణ ప్రెస్ క్లబ్ లో ఫోరం నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కడి సంజీవరెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉద్యమకారుల హామీల అమలు సాధనకు ప్రెస్ మీట్ నిర్వహించినట్టు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను మాత్రమే గుర్తు చేస్తున్నట్టు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ఒక కమిటీని వేయాలని సూచించారు. తద్వారా భావితరాలకు ఉద్యమకారుల గురించి తెలిసే అవకాశం ఉంటుందని వెల్లడించారు. సంక్షేమ కార్యక్రమాలలో ఉద్యమకారులకు 20 శాతం వాటా ఇవ్వాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అవకాశాలు ఇవ్వాలని అన్ని పార్టీలను అడిగారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ..సెప్టెంబర్ 17 లోపు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరు బాటలో నడిచిన ఉద్యమకారులను మరువద్దని విన్నవించారు. 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ ఉద్యమకారులకు ఇవ్వాలన్నారు. తాము కోరుతున్నవి ఆర్థికేతర అంశాలు మాత్రమేనని స్పష్టం చేశారు. ఉద్యమకారుల పక్షాన వారి సంక్షేమం కోసం ఉద్యమకారుల ఫోరం కొట్లాడుతుందని వెల్లడించారు. ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, జార?ండ్ తరహాలో పింఛన్లు ఇవ్వాలని చెప్పారు. ఉద్యమకారులను గుర్తించేందుకు తొలుత ఓ కమిటీని వేయాలన్నారు.వాసాల రామస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. 1969 తర్వాత మలిదశ ఉద్యమంలో ఉద్యమకారుల పాత్ర కీలకమైనదని వెల్లడించారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పింఛన్లు మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలు మాత్రమే అని, వాటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నట్టుగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఆకుల రాజేందర్, వాసాల రామస్వామి, మండల టౌన్ అధ్యక్షులు పొట్టాల మల్లేష్, నారపల్లిఅంజన్న, కారింగుల రాజేందర్, బిజిగిరి శ్రీకాంత్,రామిడి సూర్య, ఇటుకల గణేష్, పచ్చిమట్ల భానుతదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఒక రాజకీయ జోకర్..



**లి ప్రణవ్.హుజూరాబాద్,22( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్దే తమ ప్రధాన లక్ష్యమని,ఏళ్ళుగా ఎదురుచూస్తున్న ప్రజల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా పరిష్కారం చూపిస్తున్నామని,భవిష్యత్ లో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం హుజురాబాద్ పట్టణ పరిధిలోని దమ్మక్కపేటలో 20 లక్షలతో చేపట్టిన పైప్ లైన్ పనులను ప్రారంభం చేశారు.అనంతరం ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ కల్వకుంట్ల కుటుంబానికి తొత్తులుగా మారిన వ్యక్తులు ఎవరు తప్పు చేసిన ఆది ఒప్పు అన్నట్టుగా కేటీఆర్,హరీష్ రావు మాట్లాడడం సిగ్గుచేటని,అసలు కేసు ఎందుకు అయ్యిందో బీఆర్ఎస్ నాయకులు గమనించాలని అన్నారు.ఒక గ్రానైట్ వ్యాపారిని బెదిరించి 50 లక్షల రూపాయలు ఇస్తావా,చస్తావా అని బెదిరిస్తే వ్యాపారి భార్య సుబేదారి పోలీసు స్టేషన్ లో కేసు పెడితే పోలీసులు కేసు నమోదు చేశారనీ,ఏదో ఉద్యమం చేసి రిలీజ్ అయిన వ్యక్తిలాగా సోషల్ మీడియాలో కౌశిక్ రెడ్డి బిల్డప్ ఇవ్వడం చూస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని,ఎలాంటి తప్పు చేయకపోతే ముందస్తు బెయిల్ కు ఎందుకు వెళ్లాడనీ?ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి చిల్లర వీధిరౌడీలాగా,రాజకీయ జోకర్ లాగా ప్రవర్తించడం సిగ్గుచేటని అన్నారు.మహిళ ఫిర్యాదు చేస్తే ఆ కేసు మీకు ఫాల్తు కేసులాగా కనపడుతుందా అని కేటీఆర్,హరీష్ రావు ను ప్రశ్నించారు.ఇదే కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు 25 లక్షలు ఇచ్చాను అని వ్యాపారి చెప్పింది నిజం కాదా అని,నియోజకవర్గంలో అనేక మందిని ఇబ్బందులకు గురి చేసింది కౌశిక్ రెడ్డి,స్వయంగా బాధితులే ప్రెస్ మీట్ పెట్టి చెప్పారనీ,ఇంకోసారి కౌశిక్ రెడ్డి స్థాయికి మించిన మాటలు మాట్లాడితే గ్రామాల్లో తిరగనియ్యమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాలు,ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ నాయకులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లెనీన కుసమ్మె నోటీసు ఇచ్చిన భద్రాద్రి జిల్లా సిఐటియు యూనియన్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 22 (మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పెట్టుబడి దారి ప్రయోజనాల కోసమే కార్మిక చట్టాల మార్పుజూలై 9న శవ్యాప్త సమ్మె ఐసిడిఎస్ అధికారులకు సమ్మెనోటీస్.కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలి 29 కార్మిక చట్టాలను అమలు చేయాలి.తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలోజులై 9 న దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అందరు పాల్గొంటున్నారని జిల్లా ఐ సి డి ఎస్ అధికారి పిడి కి సమ్మె నోటీస్ ఇచ్చిన భద్రాద్రిసిఐటియు యూనియన్ 29 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారుకేంద్ర బీజేపీ ప్రభుత్వం ఐసిడిఎస్ కు నిధులు పెంచకుండా ఐసిడిఎస్ నునిర్వీర్యం చేసే కుట్రలు చేస్తుందని అందులో భాగంగానే పీఎం శ్రీ పథకం తీసుకొచ్చారని ఈ పథకం ద్వారా పేద ప్రజలకు అందించే పౌష్టికాహారాన్ని దూరం చేయాలని చూస్తుందని అన్నారు. పీఎం శ్రీ పథకాన్ని అంగన్వాడి కేంద్రంలోని ప్రవేశపెట్టాలని ఆ నిధులు ఐసీడీఎస్ కు కేటాయించాలని అన్నారు అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని 45వ 46వ ఐ ఎల్ సి యొక్క సిఫారసులు అమలు చేయాలని ఈ ఎస్ ఐ పిఎఫ్ ప్రతి నెల పెన్సన్ సౌకర్య కల్పించాలని నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షులు కళావతి శైలజ అరుణ కుమారి సుజాత శాంతి పద్మ శైలజ రాజకుమారి సునీత జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# పాడి కౌశిక్ రెడ్డి తో నీకు పోలికా



**వీణవంక,జూన్ 22 (మన వార్త ప్రతినిధి):**
కాంగ్రెస్ నాయకునిగా చెప్పుకునే వొడితల ప్రణవ్ బాబు స్థాయిని మించిన విమర్శలు చేస్తూ బాఫూన్ లా వ్యవహరిస్తున్నాడని హుజూరాబాద్ బిఆర్ఎస్ నేతలు ధ్వజమెత్తారు. ఆదివారం హుజరాబాద్ మండలంలో ప్రణవ్ చేసిన విమర్శలను గులాబీ నేతలు తిప్పికొట్టారు. ప్రణవ్ గతంలో బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాడని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీని విమర్శించి కెసిఆర్, కేటీఆర్,హరీష్ రావు లను కలుసుకొని వారి పనితీరును మెచ్చుకొని 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీలో చేరి నీతులు వల్లిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ప్రణవ్ ను అసలు నాయకునిగా ఎవరు గుర్తించడం లేదని, ఆయన వార్డ్ మెంబర్స్ స్థాయి కూడా కాదని దుయ్య బట్టారు. ఒక వార్డ్ మెంబర్ స్థాయి కూడా లేని ప్రణవ్ గొప్ప నాయకులైన వారిపై విమర్శలు చేయడమేమిటని ప్రశ్నించారు. ఆయనను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.కౌశిక్ రెడ్డి జనంలో నుండి వచ్చిన నాయకుడు, ప్రజలు మెచ్చిన నాయకుడు ప్రజా సమస్యలపై గళం వినిపిస్తున్న నేత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గడగడలాడిస్తున్న నేత అని బిఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లపై కౌశిక్ రెడ్డి ప్రతినిత్యం ప్రశ్నిస్తూనే ఉంటారని అన్నారు. కౌశిక్ పెరుగుతున్న ప్రజాధరణను జీర్ణించుకోలేక అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. కేసులకు బెదిరేదే లేదని, కచ్చితంగా హుజురాబాద్ నియోజకవర్గం లో భవిష్యత్తు కౌశిక్ రెడ్డి అని చెప్పారు. ప్రణవ్ ఇప్పటికైనా స్థాయిని మరిచి విమర్శలు మానుకోవాలని, లేకుంటే రాబోయే కాలంలో ప్రజలు బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ యూత్ నాయకులు మధుసూదన్ రెడ్డి, బొబ్బల శ్రీధర్ రెడ్డి, చరణ్, భార్గవ్, మరియు మర్రి క్రాంతి, బీ ఆర్ ఎస్ వీ నాయకుడు రాహుల్, దాసారపు శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ ఎడ్ల రాకేష్, మరియు కార్యకర్తలు నాగరాజు, రఘువరన్, మహేష్, వినయ్, రాజశేఖర్, రాజిరెడ్డి, సురేష్, దిలీప్, శ్రీకాంత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు బస్సు సౌకర్యంకల్పిస్తాం



**–కల్వకుర్తి.జూన్ 22 మన వార్త ప్రతినిధి...**
**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**
రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే చెన్నంపల్లి, వెంకటాపూర్, అంతారం, జూలపల్లి, చౌదర్ పల్లి, మాదాయ పల్లి, ఇస్రాయిపల్లి, జగబోయిన్ పల్లి , సంగాయిపల్లి, విద్యార్థి ని , విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గారిని కలిసి విన్నవించిన వేల్జాల్ మరియు పరిసర గ్రామాల నాయకులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మహేశ్వరం డి ఎం తో .. కల్వకుర్తి డి ఎం తో. మాట్లాడి వెల్జాల్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల కు బస్సు సౌకర్యం కల్పించాలి అని చెప్పడం జరిగింది. రెండు డిపోల డిఎం లు త్వరలోనే ఆ గ్రామాన్ని సందర్శించి బస్సులు వేస్తామని ఎమ్మెల్యే గారితో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి తాజా మాజీ ఎంపీటీసీ, జి శ్రీనివాస్ మూర్తి, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ. అంజయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పి .రమేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఎం. ఏ. అజీజ్ , టి.ప్రదీప్ రెడ్డి, ఆర్ ఆంజనేయులు, టి శ్రీరాంరెడ్డి, బి మహేష్, ఆరిఫ్, నాగేష్, జానీ, కే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 24 న మెదక్ జిల్లా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక...



**నిజాంపేట జూన్ 22**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**
నెల 24న మెదక్ జిల్లాలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటిస్తున్నారని నిజాంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దఈ నెల 24 న మెదక్ జిల్లా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక.:సుబాషి సంజీవ్,డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ లు తెలిపారు. 24 మధ్యాహ్నం 2 గంటలకు మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అట్రాసిటీ, ఎస్సీ, ఎస్టీల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించ నున్నందున బాధితులు తమ సమస్యల పై పిర్యాదులు చేయాలన్నారు. జిల్లాలోని అట్రాసిటీ కేసులు, ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారంకు కమిషన్ ను సంప్రదించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విన్నవించారు.

# ఎప్పటికైనా తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష..



**–స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ సత్తా చాటుతాం...**
**–బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్...**
**–నిజాంపేట జూన్ 22...**
**(మన వార్తా ప్రతినిధి నరేందర్)**
తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టను అతి తక్కువ సమయంలో,తక్కువ ఖర్చుతో కట్టి ప్రపంచ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తెచ్చిన ప్రాజెక్టు అని,కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేసి కేసీఆర్ పేరు ప్రతిష్టలను దెబ్బతినే విధంగా చేశారని బిఆర్ఎస్వి మెదక్ నియోజకవర్గ అధ్యక్షుడు బజార్ రంజిత్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ వేసి కేసీఆర్ ను విచారణ పేరుతో వేధించడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి18 నెలలు పై గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తీవ్రంగా విఫలమైందని,పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను అమలుపరిచి తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా పని చేసిందని,కెసిఆర్ నాయకత్వంలో ప్రతి ఇంటికి లబ్ధి చేరే విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులపై కుట్రలు,కుతంత్రాలతో కేసులు నమోదు చేస్తూ తెలంగాణ ప్రజలకు చేసిన హామీలను,ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిదని ఆరోపించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గాలను ఎదుర్కొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిల పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని పూర్వ వైభవం తీసుకు రావాలని పిలుపు నిచ్చారు.ఎప్పటికైనా తెలంగాణకు కెసిఆర్ పాలనే శ్రీరామరక్ష అని బజార్ రంజిత్ గౌడ్, పేర్కొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

**రామాయంపేట జూన్22**
**(మన వార్త ప్రతి నరేందర్)**



నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలోని ముదిరాజ్ ఫంక్షన్ హాల్ లో గురు శిష్యుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ప్రాథమిక పాఠశాల చల్మెడ 1990–1991 బ్యాచ్ చెందిన విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను కలుసుకొని గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటోళ్లను అందజేశారు. విద్యార్థులకు విద్యార్థి దశ ప్రైమరీ దశతోనే పునాది వేయబడుతుందని కావున ప్రతి ఒక్క విద్యార్థి ప్రైమరీ దశలో రాణించినట్లయితే జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగవచ్చని గురువులు సూచించారు. అప్పర్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులు గురువులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం రాష్ట్రస్థాయిలో ఇదే ప్రథమ సమ్మేళనంగా చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, భగవాన్, వెంకటస్వామి, గోపాల్, ఉపాధ్యాయురాలు మహేశ్వరి, విద్యార్థులు నరసింహ చారి, మురళి, శ్రీను, సుమన్,మల్లారెడ్డి, స్వామి, చంద్రం, పద్మ, యాదమ్మ,,సంతోషి, బాబు పాల్గొన్నారు.

# నేత్రదానం మహాదానం౹ అయిత సత్యనారాయణ




**గజ్వేల్ జూన్ 22( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
నేత్ర దానం మహాదానం అని ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ అన్నారు ఆదివారం ఆర్యవైశ్య నాయకుడు కాసం శ్రీనివాస్ మాతృమూర్తి కాసం వీరమణి అకాల మరణం చెందారు ఈ విషయం తెలుసుకున్న అయిత సత్యనారాయణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు కాసం వీరమణి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి అనుమతితో కంటి వైద్యుల నేతృత్వంతో నేత్రాలు సేకరించారు ఈ సందర్భంగా అయిత సత్యనారాయణ మాట్లాడుతూ నేత్రదానం మహాదానమని మరణించిన వారి ఒకరి నేత్రాలు మరో నలుగురికి చూపు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు పుట్టిన వారికి మరణం తప్పదు అని నేత్ర దానం,అవయవ దానం మీద అందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో దొంతుల సత్యనారాయణ,కొత్త శ్యాంసుందర్, ఆర్యవైశ్య నాయకులు లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బుడోఖాన్ కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్



**–గజ్వేల్ సిఐ సైదా...**
**గజ్వేల్ జూన్ 22 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
బుడోఖాన్ కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ సిద్ధిపేట డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఎస్ నరేష్ మాస్టర్ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణం లో స్మెట్ పాఠశాల లో కరాటే బెల్ట్ ఎగ్జామ్ మరియు కరాటే పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గజ్వేల్ సిఐ సైదా,స్మెట్ పాఠశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ మనీషా శివకాంత్, రావడం జరిగింది ఈ సందర్భంగా గజ్వేల్ సిఐ సైదా మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణ అలవడుతుందని, అందులో ఉన్న టెక్నిక్స్ సాధన చేయడం ద్వారా ముఖ్యంగా అమ్మాయిలు తన స్వీయ రక్షణ కోసం ఈ కరాటే విద్య ఎంతో ఉపయోగపడుతుంది కాబట్టి ప్రతి ఒక్కరూ కరాటే విద్య నేర్చుకోవాలి. ఇంత చిన్న వయసులో చిన్నారులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలను చూసి ఎంతో అబ్బురపడ్డారు.కరాటే మాస్టర్ ఎం నరేందర్ అభినందించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో బ్లాక్ బెల్ట్ సిహెచ్ వంశీ టి మహేందర్,
పాల్గొన్నారుజి

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పందరినాథ్ కుటుంబాన్ని పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి..



**వేములవాడ , జూన్ 22 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
వేములవాడ పట్టణంలోని 10 వార్డుకు సుబ్రమణ్యం నగర్ కు చెందిన మల్యాల పందరినాథ్ (27) ఇటీవల ఆరేపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చందు, ఆంజత్ పాషా,పర్వేజ్,గణేశ్,దేవరాజు, సాయి గౌడ్ తదితరులు.

# 34మందికిఒక్కొక్కకుటుంబానికిపదివేలచొప్పునఆర్థికసాయంసింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు



**జూన్ 22 మన వార్తా ప్రతినిధి**
నాగర్ కర్నూల్ జిల్లాలోని చారకొండ మండలం సిరసనగండ్ల అయోధ్యనగర్ లో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్థిక సాయం,బియ్యం అందజేసిన సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు.సిరసనగండ్ల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయఆవరణఅయోధ్యనగర్ లో ఇల్లు, వ్యాపార దుకాణాలను కోల్పోయిన నిర్వాసితులకు వెల్దండ మండల సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు కూలగొట్టిన ఇండ్ల శిథిలాలను చూసి చలించిపోయిన బాస్కర్ రావు మాట్లాడుతూఇది చాలా ఘోరమనీ మానవత్వంలేని మనుషులు చేసిన తప్పిదం అని, ఇక్కడ మీరు ఉండడం దేవుడికి అలంకారం అని, అది గుర్తించే రోజు వస్తుందని,మీరు అధైర్య పడవద్దని నాకు తోచిన సాయం అందజేస్తున్నానని అన్నారు.ఒక్కొక్కరిని పలకరించి వ్యక్తిగతంగా ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యంతో పాటు పదివేల రూపాయల నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి రవితేజ మాజీ సర్పంచులు,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కడుపులో నుండి రేండు కిలోల కణతి తొలగించిన వైద్యులు



**గజ్వేల్ జున్ 22 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం గ్రామానికి చెందిన నరసమ్మ కడుపు నొప్పితో బాధపడుతూ గజ్వేల్ లోని పల్స్ హాస్పిటల్ లో రాగా, ఆమెను వైద్యులు కడుపు స్కానింగ్ తీయించుకుంటే కడుపులో ఏం ప్రాబ్లం ఉన్నది అని తెలుస్తుంది అని వైద్యులు తెలపగా వారు గజ్వేల్ లో గల భద్ర డయాగ్నొస్టిక్ వెళ్ళగా డాక్టర్ రేడియాలజిస్ట్ సంతోష్ కుమార్ ఆమెకు కడుపు స్కానింగ్ తీయగా స్కానింగ్ లో రెండు కిలోల కణతి ఉందని గుర్తించి వారికి తెలపడం జరిగింది. అనంతరం పల్స్ హాస్పిటల్ కి వెళ్లి జనరల్ సర్జన్ డాక్టర్ సంతోష్ కుమార్, అనాస్తీసియా డాక్టర్ మహిపాల్, డాక్టర్ వెంకటరెడ్డి, ఓటి టెక్నీషియన్ యాదగిరి, హాస్పటల్ సిబ్బంది ఆపరేషన్ చేసి ఆ మహిళ కడుపులో నుండి సుమారు రెండు కిలోల కణతిని తొలగించారు అనంతరం కుటుంబ సభ్యులు డాక్టర్లు కు కృతజ్ఞతలు తెలిపారు

## బ్రేయిన్ డెడ్ అయిన కొడుకు అవయవాలను దానం చేసిన తల్లిదండ్రులు



**-అన్ని దానాల్లో కెల్లా గొప్ప దానం అవయవ దానం అని వారు భావించారు...**

**గజ్వేల్ జున్ 22,( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

అన్ని దానాల్లో కెల్లా గొప్ప దానం అవయవ దానం అని వారు భావించారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కన్న కొడుకు రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయ్యాడు. కానీ కుటుంబ సభ్యులు కన్న పేగు బంధాన్ని తెంచుకుని.. మరో నలుగురిలో తమ కన్న కొడుకుని చూసుకోవాలని ఉద్దేశంతోఅవయవదానానికి సిద్ధమయ్యారు. వివరాల్లోకి వెళితే సిద్దిపేట జిల్లా గజ్వేల్ కి చెందిన కాశమైన చేతన్ కుమార్ గజ్వేల్ లో ఫోటోగ్రాఫర్ చేస్తుండేవాడు చేతన్ కుమార్ గురువారం రాత్రి 9 గంటల ప్రాతంలో జగదేవ్ పూర్ పోలిస్ స్టేషన్ దగ్గర ట్రావెల్ బస్ బైక్ ను డి కొట్టడంతో బైక్ నడుపుతున్న గజ్వేల్ ప్రేజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 1 వ వార్డు కు చెందిన కాశమైన చేతన్ కుమార్, ( 23 ) తలకు గాయం కారణంగా కోమలోకి వెళ్ళడం తో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చేర్చగా..చికిత్స పొందుతూ శనివారం రాత్రి బ్రెయిన్ డెడ్ కావడంతో అతని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. అయినప్పటికీ తమ కుమారుడు మరణం మరో నాలుగు కుటుంబాల్లో వెలుగులు నింపాలని.. అవయవ దానం చేయాలని మృతుడి తండ్రి తల్లి అన్నలు నిర్ణయించుకున్నారు. తమ కుమారుడి అవయవాలను దానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఆసుపత్రి సిబ్బంది తుది లాంఛనాలు పూర్తి చేసి యువకుడి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించగా ఆదివారం స్వగ్రామమైన గజ్వేల్ కి తీసుకొచ్చారు

## స్టేషన్ మాస్టర్ కుటుంబానికి అండగా మజ్దూర్ యూనియన్ నాయకులు..



**జమ్మికుంట, జూన్ 22( మన వార్త ప్రతినిధి):**

ఉప్పల్ రైల్వే స్టేషన్ లో ప్రమాదవశాత్తు మరణించిన జమ్మికుంట స్టేషన్ మాస్టర్ జనగాం మహేష్ ఎస్ సి ఆర్ ఎం యు 100 రూపాయలు సభ్యత్వం కలిగి ఉన్నారు. ఎస్సీఆర్ఎంయు జనరల్ సెక్రటరీ కామ్రేడ్ సి. హెచ్. శంకర్ రావు ఆదేశాల మేరకు, జమ్మికుంట బ్రాంచ్ నాయకులు బాధిత కుటుంబానికి రూ. 2 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి, అందులో భాగంగా ఈరోజు. రూ.50 వేలు అందిచడం జరిగింది. మరియు అంత్యక్రియల నిమిత్తం సీసీఎస్ యాజమాన్యం రూ. 10 వేలు అందజేశారు. సికింద్రాబాద్ డివిజనల్ సెక్రటరీ కామ్రేడ్ పిల్లలమర్రి రవీందర్ మహేష్ కుటుంబానికి మజ్దూర్ యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట బ్రాంచ్ కార్యదర్శి బచ్చలి శ్రీనివాస్ బ్రాంచ్ చైర్మన్ ఉప్పుల రాజయ్య , బ్రాంచ్ ట్రెజరర్ ఎ.సాంబరాజు అసిస్టెంట్ సెక్రటరీ బి మొండయ్య ఎం.రవికుమార్ బ్రాంచి. వైస్ చైర్మన్లు జి. స్వప్న జి రాజేష్ ఈ. రమేష్. బ్రాంచ్ కన్వీనర్. పి.కుమారస్వామి కో కన్వీనర్ ఎస్.ప్రవీణ్ అశోక్ జగన్ రాజుకుమార్ పి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత యోగ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-యోగ గురువు: గోపు శ్రీనివాస్ రెడ్డి...**

**శంకరపట్నం:జూన్22(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కేశవపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ ఆవరణలో ఈనెల 23 సోమవారం నుండి జూలై 2వ తేదీ వరకు, ఉదయం 5 గంటల నుండి 07 గంటల వరకు పది రోజులపాటు ఉచిత యోగ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు యోగ గురూజీ గోపు శ్రీనివాస్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వ్యాయామాలు, ఆసనాలు,సూర్య నమస్కారాలు, ప్రాణాయామం,ధ్యానం,వంటి ఆసనాలు వేయబడుతుందని తెలిపారు.కావున మండల పరిధిలోని పరిసర గ్రామాల ప్రజలు యువతీ,యువకులు శిక్షణ తరగతులను వినియోగించుకోవాలన్నారు.యోగ సాధకుడు తమ వెంట యోగ మ్యాట్,టవల్,వాటర్ బాటిల్ తెచ్చుకోవాలని,మండల ప్రజలు యోగ ఆసనాలు వేసి ఆరోగ్యంగా ఉండాలని కోరారు.

## చేపల సంఘం నుండి ముదిరాజ్ సంఘంకు వచ్చే నిధుల దుర్వినియోగం




**-పోలీస్ స్టేషన్ వద్ద నిరసన...**

**రా వ ు య ం ేప ట జూన్22(మన భర్త ప్రతినిధి నరేందర్)**

రామాయంపేటలోని ముదిరాజ్ సంఘంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది ముదిరాజ్ సంఘం సభ్యులు ఆదివారం రామాయంపేట పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేపట్టారు . గత కొన్ని సంవత్సరాలుగా చేపల సంఘం నుండి ముదిరాజ్ సంఘానికి రావాల్సిన వాటాలో కొందరు పెద్ద మొత్తంలో డబ్బులు కాజేశారని వారు తీవ్ర ఆరోపణలు చేశారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం ప్రతినిధులు దేవుని రవి, చిలుక గంగాధర్, రెడ్డమైన నరేష్ మాట్లాడుతూ,గత రెండు నుండి మూడు సంవత్సరాలలో సంఘానికి రావాల్సిన సుమారు రూ.20 నుండి 30 లక్షల రూపాయలను సంఘం సభ్యులైన దేవుని సర్వయ్య, దేవుని నరసింహులు, అక్కల వెంకటి ( పండ్ల బండి) కాజేశారని ఆరోపించారు. అందుకు సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని వారు తెలిపారు. సంఘంలో నుండి డబ్బు కాజేసిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.అంతేకాకుండా, ఒకే సంఘంలో ఉన్నప్పటికీ, మూడు చెరువులలోని చేపల ఆదాయంలో ఒక చెరువు ఆదాయం ముదిరాజ్ సంఘానికి చెందే విధంగా పెద్దమ్మ గుడికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు 800 మంది సభ్యులున్న ముదిరాజ్ సంఘంలో,సొసైటీలో పేర్లు ఉన్న కారణంగా కేవలం 60 నుండి 70 మందికి మాత్రమే రామాయంపేటలోని మూడు చెరువుల చేపలపై హక్కులు లభిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దమ్మ జాతర నిర్వహణకు సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చు అవుతుందని, ఈ ఖర్చు నిరుపేదల నుండి కూడా వాటాగా వసూలు చేయాల్సి వస్తుందని వారు వివరించారు. కావున, 800 మంది సభ్యులందరికీ వాటా లభించేలా మల్లే చెరువులోని చేపలను పెద్దమ్మ గుడికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోకపోతే తమ ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని ముదిరాజ్ సంఘం సభ్యులు హెచ్చరించారు. ఈ ఘటన రామాయంపేటలో చర్చనీయాంశంగా మారింది.

## హజ్రత్ ఖాజా రుక్మద్దీన్ వలియు ఆశీస్సుల వల్ల కల్వకుర్తి ప్రజలు బాగుండాలి కల్వకుర్తి ఎమ్మెల్యే



**జూన్ 22 మన వార్తా ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలో ఎంతో పవిత్రమైన హజ్రత్ ఖాజా రుక్మద్దీన్ వలియా దర్గా గందోత్సవంలోముఖ్యఅతిథిగా పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్. కల్వకుర్తి ముస్లిం మైనార్టీ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దర్గాలో దట్టి,పులచధర్ సమర్పించారు.వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా హజ్రత్ ఖాజా రుక్మద్దీన్ వాలియా దర్గా గందోత్సవంలోపాల్గొనడం జరుగుతుందని నలుగు ప్రాంతాల నుండి ఇక్కడికి భక్తులు వస్తారని ఇక్కడ కోరికలు కోరుకున్న భక్తుల కోరికలు నెరవేడుతాయని బలమైన నమ్మకం ఉందని ఈసారి కల్వకుర్తి ఎమ్మెల్యేగా గ్రందోత్సవానికి రావడం దర్గాలో కల్వకుర్తి ప్రజల కోసం ప్రజల బాగు కోసం దట్టి. పూల చాదర్ సమర్పించడం జరిగిందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే తో పాటుగా,పొల్యూషన్ బోర్డ్ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్. కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్.కల్వకుర్తి మున్సి పాలిటీ నాయకులు , నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతూ పట్టుబడ్డ ఎనిమిది మంది వ్యక్తులు




**హనుమకొండ జూన్ 22(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ లో విశ్వసనీయ సమాచారంతో మచిలీ బజార్ ఏరియాలో ఒక ఇంటి ఆవరణలో పేకాట ఆడుతున్న ఎనిమిది మంది వ్యక్తులను పట్టుకున్నట్టు హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ తెలిపారు. వారి దగ్గర నుండి ఏడు సెల్ ఫోన్లు 13,020 రూపాయలను మరియు మరియు పేకముక్కలని స్వాధీన పరచుకోవడం జరిగింది తర్వాత సిఐ మాట్లాడుతూ చాలామంది ప్రజలు ఇట్టి జూదానికి మద్యానికి బానిసై అప్పుల పాలై కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు వీరిని పట్టుకున్న ఎస్ఐ కిషోర్ మరియు సిబ్బందిని అభినందించారు

# హర్మూజ్ జల సంధి మూసివేత

## చమురు ధరలు భారీగా పెరిగే అవకాశం




గల్ఫ్ ఆఫ్ ఒమన్ ను అరేబియా సముద్రంతో కలుపుతుంది. గల్ఫ్ లో ఉన్న సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఇరాక్, ఖతార్ వంటి ఇంధన ఉత్పత్తి దేశాలు ఆయిల్ ను ఎగుమతి చేసేందుకు అనువుగా ఉన్న ఏకైక సముద్ర మార్గం హర్మూజ్ జలసంధి మాత్రమే.ప్రస్తుతం ఈ ఒక్క చెక్ పాయింట్ ద్వారానే ప్రపంచవ్యాప్తంగా 20శాతం ఇంధనం సరఫరా అవుతోంది. ఈ హర్మూజ్ జలసంధి ప్రాంతంలోని చాలా ద్వీపాలు ప్రస్తుతం ఇరాన్ ఆధీనంలోనే ఉన్నాయి. హర్మూజ్ జలసంధి మూసివేత భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ హర్మూజ్ జలసంధి గుండా వెళ్లేటువంటి చమురు ఎగుమతుల్లో 82శాతం ఆసియా దేశాలకు వెళ్తున్నాయి.వీటిలో భారత్, చైనా, జపాన్, దక్షిణ కొరియా దేశాలకే ఏకంగా 67శాతం వెళ్తోంది. భారత ముడి చమురులో 90శాతం మిడిల్ ఈస్ట్ దేశాల నుంచే దిగుమతి అవుతుంది. ఇందులో 40శాతం హర్మూజ్ జలసంధి నుంచే వస్తుండటంతో ఇది భారత్ కు ఎంతో కీలకం. హర్మూజ్ జలసంధి మూసివేతతో అంతర్జాతీయంగా చమురు ధరలు భారీగా పెరగనున్నాయి. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుంది. భారత్ కు అవసరమైన చమురు దిగుమతుల్లో 45 నుంచి 50శాతం, సహజవాయువు దిగుమతుల్లో 60శాతం ఈ మార్గం నుంచే వస్తుంది.ఇప్పటికే ఇరాన్, ఇజ్రాయెల్ వివాదం కారణంగా గ్లోబల్ మార్కెట్ లో చమురు ధరలు బ్యారెల్ కు 65 డాలర్ల నుంచి 70 డాలర్లకు పెరిగింది. ఈ జల సంధి మూసివేతతో ఆ ధర 90 డాలర్లకు పైగా పెరుగుతుందని నిపుణులు అంచనా వేశారు. అధిక ముడిచమురు ధరలు ఆయిల్ కంపెనీలను నేరుగా ప్రభావితం చేస్తాయని నిపుణులు తెలిపారు. ఇక భారత చమురు దిగుమతి బిల్లు 14 బిలియన్ డాలర్లపైనే పడుతుందని అంచనా వేస్తున్నారు.